ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 | సంచిక : 263 | హైదరాబాద్ బుధవారం 25-12 - 2024 పేజీలు : 4 | వెల రూ.6/-



## సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎంచంద్రబాబు..


విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ొ% సెమీ క్రిస్మస్ వేడుకలను మీ అందరితో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేట్ కట్ చేశారు. లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. 2లో



2లో

## సీఎం ఉపాధి కల్పన పథకాన్ని వినియోగించుకోవాలి.. ఎంపీ, కలెక్టర్





# గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ!

## ఏపీలో 6,100కోట్ల పెట్టుబడులకు బీపీసీఎల్ రెడీ

2లో

-అంగీకారం తెలిపిన బీపీసీఎల్ కంపెనీ
విజయం సాధించిన సీఎం చంద్రబాబు
కూటమి ప్రభుత్వం చొరవతోనే బీపీసీఎల్ రాక
పోటీకి వచ్చిన ఉత్తరప్రదేశ్?, గుజరాత్? రాష్ట్రాలు
అయినా కాదని ఏపీకే వస్తున్న అతిపెద్ద కంపెనీ
ఢిల్లీవెళ్లి కేంద్ర మంత్రులతో చర్చలు జరిపిన సీఎం
బీపీసీఎల్? ప్రతినిధులతోనూ పలుమార్లు భేటీ
ఏపీకి వచ్చి పరిస్థితులు అంచనా వేసిన ప్రతినిధుల బృందం
పెట్టుబడులకు సానుకూలంగా స్పందించిన కంపెనీ
మచిలీపట్నం ఏరియాలో
భూ కేటాయింపులకు ప్రభుత్వం రెడీ

డెస్క్ : ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు తీరంలో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ? 6100 కోట్లతో చేపట్టనున్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్..

కడప బ్యూరో : నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం కడప జిల్లా ఇడుపులపాయ చేరుకున్నారు. బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన వైయస్ జగన్ మొదట ఇడుపులపాయ వైయస్సార్ ఘాట్ చేరుకుని తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. 2లో



## వెయ్యి కోట్లతో విజయవాడను అభివృద్ధి చేస్తాం.. ఎంపీ కేసినేని శివనాథ్

రాష్ట్రంలోనే అగ్రగామిగా విజయవాడ
అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..
అనుగుణంగా డీపీఆర్ సిద్ధం
2014-19లో చేసిన అభివృద్ధిని మరిపించే విధంగా అభివృద్ధి చేస్తాం..
నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

(ఎన్టీఆర్ బ్యూరో) : ఇటీవల వచ్చిన వరదలకు నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటుగా అమృత్ పథకంలో భాగంగా నగరానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి రాష్ట్రంలోనే విజయవాడను అగ్రగామిగా నిలుపుతామని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేసినేని శివనాథ్ ప్రకటించారు. 2లో

## సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు..

విజయవాడలో సోమవారం ఏర్పాటు చేసిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ఔ% సెమీ క్రిస్మస్ వేడుకలను మీ అందరితో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు కేట్ కట్ చేశారు. లోక రక్షకుడైన ప్రభువు కరుణ మనందరిపై ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు.

క్రిస్టియానిటీ%ఔ% కరుణ, ప్రేమ, సేవకు ప్రతీక అని అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే క్రైస్తవ విద్యాసంస్థలు, ఆసుపత్రులు దేశ ప్రజలకు సేవలందిస్తున్నాయని వివరించారు. ఎన్టీఆర్ కూడా గుంటూరు ఏసీ కాలేజీలోనే చదువుకున్నారని చెప్పారు. క్రైస్తవులకు కూటమి ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

గుంటూరులో క్రైస్తవ భవనాన్ని మేం పూర్తి చేసి తీరతామన్నారు. క్రిస్టియన్ మిషనరీస్ ప్రోపర్టీస్ డెవలెప్మెంట్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. చర్చిల నిర్మాణానికి, పునరుద్ధరణకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. క్రైస్తవ స్మశాన వాటికల నిర్మాణానికి కృషి చేస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు.

ఐదేళ్ల విధ్వంసానికి పరిష్కారం దొరకట్లేదు

అయితే ఈ సందర్భంగా గత పాలకులపై చంద్రబాబు మండిపడ్డారు%ఔ% నాలుగోసారి ముఖ్యమంత్రి అయ్యాక దూసుకుపోవాలనే మనస్తత్వం మనస్తత్వం ఉన్నప్పటికీ ఆ వెసులుబాటు లేకుండా పోయిందన్నారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన తనకు లేని కష్టాలు ఈసారి ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

గత 6 నెలల నుంచి రాత్రి పగలు కష్టపడి పరిశోధనలు చేసినా గత ఐదేళ్ల విధ్వంసానికి మార్గం దొరకడం లేదన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రాష్ట్రాన్ని బాగు చేయాలన్న లక్ష్యాన్ని వదులుకునే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు కలిసికట్టుగా పని చేద్దామని చంద్రబాబు పిలుపునిచ్చారు.రాష్ట్రానికి పూర్వ వైభవం తీసుకురావడం తన బాధ్యత అని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. విజయవాడలో జరిగిన ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు సవిత, కొల్లు రవీంద్రతోపాటు స్థానిక ఎంపీ కేశినేని శివనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పీవీ సింధు కళ్యాణ సంబురం : చిత్రమాలిక !



భారత బ్యాడ్మింటన్ స్టార్, తెలుగు తేజం పీవీ సింధు ఇటీవల వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టింది. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకట దత్తా సాయితో కలిసి సింధు ఏడడుగులు వేసింది. వీరి వివాహం ఆదివారం రాజస్థాన్‌లో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, ప్రత్యేక అతిథుల మధ్య ఘనంగా జరిగింది.కాగా, నేడు సింధు, సాయి తమ పెళ్లి ఫోటోలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పంచుకున్నారు. చూడముచ్చటగా ఉన్న కొత్త జంటకు అభిమానులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## గ్రీన్?ఫీల్డ్ రిఫైనరీ!
## 6100 కోట్ల పెట్టుబడులు

-అంగీకారం తెలిపిన బీపీసీఎల్ కంపెనీ

విజయం సాధించిన సీఎం చంద్రబాబు

కూటమి ప్రభుత్వం చొరవతోనే బీపీసీఎల్ రాక

పోటీకి వచ్చిన ఉత్తరప్రదేశ్?, గుజరాత్? రాష్ట్రాలు

అయినా కాదని ఏపీకే వస్తున్న అతిపెద్ద కంపెనీ

ఢిల్లీవెళ్లి కేంద్ర మంత్రులతో చర్చలు జరిపిన సీఎం

బీపీసీఎల్? ప్రతినిధులతోనూ పలుమార్లు భేటీ

ఏపీకి వచ్చి పరిస్థితులు అంచనా వేసిన ప్రతినిధుల బృందం

పెట్టుబడులకు సానుకూలంగా స్పందించిన కంపెనీ

మచిలీపట్నం ఏరియాలో భూ కేటాయింపులకు ప్రభుత్వం రెడీ

డెస్క్?: ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పు తీరంలో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కమ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని ? 6100 కోట్లతో చేపట్టనున్నారు. ప్రీ ప్రాజెక్ట్ కార్యకలాపాలతో పాటు ఇతర అధ్యయనాలు, భూమి గుర్తించడం, భూ సేకరణ, సవివరమైన సాధ్యాసాధ్యాల నివేదిక తయారీ, పర్యావరణ ప్రభావ అంచనా, ప్రాథమిక డిజైన్ ఇంజనీరింగ్ ప్యాకేజీ, ఫ్రంట్ ఎండ్ ఇంజనీరింగ్ డిజైన్ మొదలైనవి చేపడతారని బీపీసీఎల్ వివరించింది. పెట్టుబడులను

ఆకర్షించడంలో చంద్రబాబు సక్సెస్..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడంలో సీఎం చంద్రబాబు విజయం సాధించారు. బీజేపీ అధికారంలో ఉన్న మరో రెండు రాష్ట్రాలతో పాటు ఉత్తరప్రదేశ్, గుజరాత్, ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీ బీపీసీఎల్ రిఫైనరీ దక్కించుకోడానికి తీవ్ర ప్రయత్నాలు చేశాయి. బీపీసీఎల్? ఈ ప్రాజెక్టులో సుమారు ?50,000 కోట్ల పెట్టుబడి పెడుతుందని ప్రచారం జరిగినా ప్రాథమికంగా ?6100కోట్ల పెట్టుబడులకు అమోదం లభించింది. ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, గుజరాత్? రాష్ట్రాలు వేర్వేరు ప్రాంతాల్లో రిఫైనరీల ఏర్పాటు కోసం పోటీ పడ్డాయి. బీపీసీఎల్ సీఎండీ జి కృష్ణ కుమార్ నేతృత్వంలోని బీపీసీఎల్ ఉన్నతాధికారులు గత జులైలో అమరావతిలో సీఎం చంద్రబాబుతో సమావేశమై ప్రతిపాదనపై ప్రాథమిక చర్చలు జరిపారు.

**కేంద్ర పెద్దలతోనూ మంతనాలు..**

కేంద్రంలోని బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వంలో టీడీపీ కీలక మిత్రపక్షంగా ఉంది. మరో ప్రభుత్వ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ, హెచ్?పీసీఎల్?, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్?లోని విశాఖపట్నంలో చమురు శుద్ధి కర్మాగారాన్ని నిర్వహిస్తోంది. హెచ్?పీసీఎల్? వైజాగ్ రిఫైనరీ, 8.3 మిలియన్ మెట్రిక్ టన్నుల వార్షిక సామర్థ్యంతో, ప్రస్తుతం 15 ఎంఎంటీపీఏకి చేరుకోవడానికి విస్తరణలో ఉంది. గత జూన్?లో ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బీపీసీఎల్ గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కోసం చంద్రబాబు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కాగా, బీపీసీఎల్? ఏపీలో మొదటి మెగా పెట్టుబడి కానుంది.

**భూ కేటాయింపులకు ఓకే..**

గత జూన్ లో జరిగిన చర్చల్లో, రిఫైనరీ ఏర్పాటుకు కనీసం 4,000 నుండి 5,000 ఎకరాల భూమి అవసరమని బీపీసీఎల్? బృందం సీఎం చంద్రబాబుకు సూచించింది. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వర్గాల సమాచారం ప్రకారం రిఫైనరీ స్థాపన కోసం మచిలీపట్నంలో బీపీసీఎల్?కు కావాల్సినంత భూమి అందించవచ్చు. ఇక్కడ పోర్టు నిర్మాణం కూడా జరుగుతోంది. ప్రస్తుతం, బీపీసీఎల్? ముంబయి, కొచ్చి, మధ్యప్రదేశ్?లోని బినాలో మూడు రిఫైనరీలను నిర్వహిస్తోంది, వార్షిక శుద్ధి సామర్థ్యం దాదాపు 36 ఎంఎంటీపీఏతో ఉంటుంది. కొత్త ప్రతిపాదిత రిఫైనరీ 12 ఎంఎంటీపీఏతో సామర్థ్యాన్ని కలిగి ఉండవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

6100 కోట్ల పెట్టుబడులకు సన్నద్ధం..

ఇటీవల న్యూఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబు ఏపీలో బీపీసీఎల్? పెట్టుబడులపై కేంద్ర పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో చర్చించారు. అంతేకాకుండా బీపీసీఎల్? ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపారు. 90 రోజుల్లోగా కంపెనీకి అవసరమైన భూమిని కేటాయిస్తామని ఆ సంస్థ బృందానికి చెప్పానని, ప్రాజెక్ట్ స్థాపనకు అవసరమైన వివరణాత్మక, అవసరమైన ప్రతిపాదనలతో ముందుకు రావాలని కంపెనీ ప్రతినిధులను కోరినట్లు సీఎం గతంలో చెప్పారు. సాధ్యాసాధ్యాల నివేదికతో అక్టోబర్ నాటికి తిరిగి వస్తామని అప్పట్లో బీపీసీఎల్ కంపెనీ ప్రతినిధులు చెప్పారు. తాజాగా ?6100కోట్ల పెట్టుబడులు పెట్టనుండటంతో రాష్ట్ర ప్రభుత్వం విజయం సాధించినట్లైంది.

## పీఎం ఉపాధి కల్పన పథకాన్ని వినియోగించుకోవాలి.. ఎంపీ, కలెక్టర్



పీఎంఈజీపీ, ఉపాధికి ఊతం, ఉన్నతికి మార్గం..

2025, జనవరిలో కార్యక్రమంపై స్పెషల్ డ్రైవ్..

నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు%

%వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర %-% 2047 దిశగా సమష్టిగా అడుగేద్దాం..

విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

( ఎన్టీఆర్ బ్యూరో) : స్వయం ఉపాధితో పాటు మరో పది మందికి ఉపాధి చూపేందుకు, జీవితంలో ఉన్నతికి ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) ఉపయోగపడుతుందని, ఈ కార్యక్రమంపై జనవరిలో నియోజకవర్గాల వారీగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఎంపీ కేశినేని శివనాథ్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. పీఎంఈజీపీపై పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి, డీఆర్‌డీఏ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ%ఔ% వికసిత్ భారత్, వికసిత్ ఆంధ్రా, వికసిత్ ఎన్‌టీఆర్ జిల్లా కోసం సమష్టిగా అడుగులేద్దామని పేర్కొన్నారు. యువత ఆసక్తికి అనుగుణంగా స్వయం ఉపాధి మార్గాలను చూపడం ద్వారా సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, ఈ క్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో క్రెడిట్ లింక్డ్ రాయితీ పథకమైన పీఎంఈజీపీపై పెద్దఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనికత అయిన వన్ ఫ్యామిలీ.. వన్ ఎంటర్‌ప్రెన్యూర్ సాకారం దిశగా వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయడం జరుగుతుందన్నారు. అన్ని రంగాల్లో ఎన్‌టీఆర్ జిల్లా ఆదర్శవంతంగా నిలిచేలా కృషిచేస్తున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు.

పారిశ్రామికంగా, ఉపాధి కల్పన పరంగా జిల్లాను ముందు వరుసలో నిలిపేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్వయం ఉపాధి పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకునేలా చేయిపట్టి నడిపించాలని అధికారులకు కలెక్టర్ డా.జి.లక్ష్మీశ సూచించారు. జిల్లాలో దాదాపు 40వేల ఎంఎస్‌ఎంఈలు ఉన్నాయని.. ఒకవైపు వృద్ధికి చోదక శక్తి అయిన ఎంఎస్‌ఎంఈల అభివృద్ధిపై దృష్టి సారిస్తూనే మరోవైపు యువతను పరిశ్రమల ఏర్పాటు దిశగా ప్రోత్సహించనున్నట్లు తెలిపారు. పీఎంఈజీపీపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం నిర్వహించి బిజినెస్ ఆలోచన మొదలు, ప్రాజెక్టు రూపకల్పన, దరఖాస్తు విధానం, రాయితీ, రుణ సదుపాయం, మార్కెటింగ్ అవకాశాలు, యూనిట్‌ను విజయవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రణాళిక.. ఇలా ప్రతి అంశంపైనా అవగాహన కల్పించనున్నట్లు వెల్లడించారు.

పీఎంఈజీపీ ద్వారా దాదాపు 1,056 రకాలకు సంబంధించిన యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశముందని వివరించారు. స్వర్ణాంధ్ర %-% 2047 సాధన దిశగా వివిధ శాఖల అధికారులు నిబద్ధతతో పనిచేసి జిల్లాను ముందంజలో నిలుపుదామని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి బి.సాంబయ్య, ఎల్‌డీఎం కె.ప్రియాంక, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగన్..

కడప బ్యూరో : నాలుగు రోజుల పర్యటన నిమిత్తం వైయస్‌ఆర్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మంగళవారం కడప జిల్లా ఇడుపులపాయ చేరుకున్నారు. బెంగళూరు నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో బయలుదేరిన వైయస్ జగన్ మొదట ఇడుపులపాయ వైయస్సార్ ఘాట్ చేరుకుని తన తండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి ఘాట్ వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయన సమాధిపై పూలమాలవేసి నివాళులర్పించారు.

అనంతరం ఇడుపులపాయ ఎస్టేట్‌లోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో వైయస్ జగన్, కుటుంబ సభ్యులతో కలసి పాల్గొన్నారు. హెలికాప్టర్ లో ఇడుపులపాయకు చేరుకోన్న జగన్ కు ఎంపీ అవినాష్ రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ రెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, ఏపీఎస్ఆర్టీసీ మాజీ చైర్మన్ మల్లికార్జున రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ప్రార్థనల అనంతరం వైయస్ జగన్ జిల్లా వైసీపీ నాయకులతో ప్రత్యేకంగా సమావేశమవుతారు. సమావేశం అనంతరం ఇడుపులపాయ నుంచి పులివెందుల బయలుదేరి వెళ్ళి రాత్రికి అక్కడ నివాసంలో బసచేస్తారు.

కాగా, వైఎస్ జగన్ 25న ఉదయం 8.30 గంటలకు క్రిస్మస్ సందర్భంగా సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం



2.30 గంటలకు తాతిరెడ్డిపల్లిలో రామాలయాన్ని ప్రారంభించిన అనంతరం జగన్ పులివెందుల చేరుకుని రాత్రికి అక్కడే బస చేస్తారు. 26న పులివెందుల క్యాంప్ ఆఫీస్‌లో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వైఎస్ జగన్ ప్రజాదర్బార్ నిర్వహిస్తారు. ఇక, 27న ఉదయం 9గంటలకు జగన్ పులివెందుల విజయా గార్డెన్స్‌లో జరగనున్న వివాహానికి హాజరవుతారు. అనంతరం బయలుదేరి బెంగళూరు వెళతారు.

## వెయ్యి కోట్లతో విజయవాడను అభివృద్ధి చేస్తాం.. ఎంపీ కేసినేని శివనాథ్

రాష్ట్రంలోనే అగ్రగామిగా విజయవాడ

అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం..

అనుగుణంగా డీపీఆర్ సిద్ధం

2014-19లో చేసిన అభివృద్ధిని మరిపించే విధంగా అభివృద్ధి చేస్తాం..

నగరంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

(ఎన్టీఆర్ బ్యూరో) : ఇటీవల వచ్చిన వరదలకు నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటుగా అమృత్ పథకంలో భాగంగా నగరానికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించి రాష్ట్రంలోనే విజయవాడను అగ్రగామిగా నిలుపుతామని విజయవాడ పార్లమెంట్ సభ్యుడు కేసినేని శివనాథ్ ప్రకటించారు. అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడానికి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. నగరంలోని తూర్పు నియోజకవర్గ పరిధిలోని 8వ డివిజన్ లోని టిక్కిల్ రోడ్డు, గీతాంజలి అపార్ట్ మెంట్ వీధిలో సుమారు తొమ్మిది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మంగళవారం శంకుస్థాపన చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ%ఔ% 2014-19 సంవత్సరంలో చంద్రబాబు నగరాన్ని అభివృద్ధి చేశారని, ఆ అభివృద్ధిని మరిపించే విధంగా ఇప్పుడు మళ్లీ మరింత అభివృద్ధి చేస్తామని చెప్పారు. నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టడమే కాకుండా, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీ, ఎస్టీపీలను నిర్మాణం చేశామన్న అయన నగరంలోని రహదారులను అన్నింటినీ నిర్మాణం చేసి ప్రజలకు అసౌకర్యం లేకుండా చేస్తామన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ%ఔ% వైఎస్సార్సీపీ గత ఐదు సంవత్సరాల పాలనలో ఒక్కసారి కూడా జిల్లా అభివృద్ధి సమావేశం నిర్వహించలేదన్నారు. జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశాలపై మంత్రులు, ప్రజా ప్రతినిధులు కలిసి చర్చించుకొని ప్రణాళిక రూపొందించి దాని ప్రకారం అభివృద్ధి చేయడానికి ఈ సమావేశాలు నిర్వహించడం వల్ల వీలు కలుగుతుందన్నారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన ఐదు నెలల కాలంలోనే ఎంపీ కేశినేని శివనాథ్ జిల్లా అభివృద్ధిపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడమే కాకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో డీడీఆర్ సీ సమావేశం నిర్వహించి జిల్లా అభివృద్ధిపై చర్చించామని తెలిపారు. ఈ సమావేశమే కాకుండా జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు అందరితో సమావేశం నిర్వహించి అభివృద్ధిపై సమీక్షలు నిర్వహించామన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని పాపాలే తప్ప రాష్ట్రంలో అభివృద్ధి అనేది ఎక్కడా చేయలేదన్నారు. వైఎస్ఆర్సిపీ గత ఐదు సంవత్సరాల పాలనలో నగరంలోని ఒక మురుగు కాలువలు కూడా పూడిక తీయలేదని అందువల్లనే నగరంలో చిన్నపాటి వర్షానికే నగరంలోని రహదారులు చెరువులను తలపించే విధంగా మారుతున్నాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూడిక తీయించి కాలువలను శుభ్రం చేయించామన్నారు.

%ప్రజల నుంచి అత్యధికంగా పన్నులను వసూలు చేసిన వైఎస్ఆర్సిపీ ప్రభుత్వం అభివృద్ధి పనులను చేయలేదన్నారు. మంత్రి మండలి, డీడీఆర్ సీ మీటింగ్, జిల్లా స్థాయిలో ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థలోని కార్పొరేటర్లు ఇలా అందరూ సమిష్టిగా చర్చించుకుని అభివృద్ధికి ఏం చేయాలనే విషయాలపై ప్రణాళిక రూపొందించుకొని వాటిని అధికారులకు చెప్పి అభివృద్ధి చేయిస్తున్నామన్నారు. వచ్చే నెల జనవరి నుంచి అమరావతి పరిధిలో జరగనున్న అభివృద్ధి పనులతో విజయవాడ రూపురేఖలు మారుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు చెన్నుపాటి ఉషారాణి, ముమ్మనేని ప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, డివిజన్ సెక్రటరీ ఎమ్.రామకృష్ణ, డివిజన్ నాయకులు వీరా రెడ్డి, కృపారావు, కర్రి సురేష్, వి.అరుణ, గిరిబాబు, నాగేశ్వరరావు, స్థానికులు పొన్నం అనిల్ బాబు, పొన్నం శేషగిరిరావు, సుభాషిణి, కోగంటి రామారావు, కోమటి శ్రీధర్ బాబు, ఎండ్లూరి పుల్లయ్య, బద్దూరి వీరారెడ్డి, మల్లెల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మట్కా నియంత్రనే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు



### -ఇద్దరు వ్యక్తులు అరెస్టురూ.1,02,070 స్వాధీనం చేసుకున్న త్రీ టౌన్ పోలీసులు త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి

నంద్యాల క్రైం, డిసెంబర్ 24, (రిపబ్లిక్ న్యూస్):

జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలనీ నియంత్రణలో భాగంగా మట్కా,జూదం మొదలగునవి నియంత్రించుటకు నంద్యాల త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్య మౌళి, ఎస్సై సత్యనారాయణ వారి సిబ్బంది సహాయంతో విశ్రుత తనిఖీలు చేయుచుండగా నంద్యాల టౌన్ నూనెపల్లి జిలేబి సెంటర్ వద్ద ఇద్దరు వ్యక్తులు మట్కా ఆడుటకు ప్రజలను ప్రేరేపించి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేయుచుండగా వారిని పట్టుకుని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కాకు సంబందించిన చీటీలను 1,02,070 /- (అక్షరాల ఒక లక్ష రెండు వేల డెబ్బై )రూపాయలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడమైనది. ముద్దాయి.

1) షేక్ జమాల్ బాష, కొలిమిపేట, నూనెపల్లి నంద్యాల టౌన్.

2) బొగ్గు నాగేంద్రుడు బుక్కపురం, తిమ్మాపురం, మహానంది మండలం,

స్వాధీనం చేసుకున్న నగదు

మట్కాకు సంబందించిన చీటీలను, 1,02,070/-రూపాయల నగదు ఈ సందర్భంగా త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి మాట్లాడుతూ ఎవరైన ప్రజలకు అధిక డబ్బులు వస్తాయని ఆశ చూపించి పేద ప్రజల జీవితాలను మట్కా అనే జూదం వైపు మరల్చి వారి జీవితాలను నాశనం చేయుటకు పాల్పడిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

## మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 హైబ్రిడ్ మిరప విత్తనాలతో అధిక దిగుబడి:-లక్ష్మీనారాయణ(సీడ్స్ ఆఫీసర్)



పాములపాడు డిసెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:-

మిరప సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 హైబ్రిడ్ సీడ్స్ మిరప విత్తనాలతో అధిక దిగుబడులు లభిస్తావని మహానంది సీడ్స్ సెల్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ లు స్పష్టం చేశారు. మంగళవారం గద్వాల జిల్లా, మండలం కర్వపల్లి గ్రామంలో పరుశురాముడు సాగు చేసిన మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 హైబ్రిడ్ మిరప పంటలో ఐజ మండల కేంద్రంలోని, వెంకటేశ్వర హైబ్రిడ్ సీడ్స్ యాజమాని మెహన్ ఆధ్వర్యంలో రైతు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు కర్వపల్లి గ్రామానికి చెందిన పరుశు రాముడు సాగుచేసిన బ్యాడిగి-333 హైబ్రిడ్ మిరప పంటను పరిశీలించారు. అనంతరం సేల్స్ మేనేజర్- లక్ష్మీనారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..బ్యాడిగి-333 మిరప మొక్క కింది భాగం నుండి జుట్టు చివరి వరకు కాపు కాస్తుందన్నారు. అంతేకాక మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 రకం మీరప ప్రస్తుత పరిస్థితుల్లో కూడా వైరస్, తెగుల్లు మరెన్నో ఇతర ఎదురయ్య సమస్యల నుండి తప్పించుకొని రోగ నిరోధక శక్తిని కలిగి అధిక దిగుబడులు ఇస్తుందని తెలియజేస్తూ రైతులు మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 లాంటి అధిక దిగుబడును ఇచ్చే పంటను సాగు చేసి రైతులందరూ కూడా అధికంగా పంటలు పండించుకొని లాభసాటి ఆదాయాన్ని పొందాలని తెలియజేశారు.

## కళాశాల స్థాయిలో కన్స్యూ మర్స్ ట్రబుల్ ఏర్పాటు కావాలి.....



భీమవరం:

కళాశాల స్థాయిలో కన్స్యూ మర్ క్లబ్స్ ఏర్పాటు చేస్తే విద్యార్థులకు వాటిపై కూడా మంచి అవగాహన కలుగు తుందని ప్రముఖ న్యాయవాది అసోసియేషన్ ఫర్ లీగల్ అండ్ సోషల్ అవేర్నెస్ ప్రెసిడెంట్ బొమ్మిడి సన్నీ రాజ్ పేర్కొన్నారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళా శాలలో వాలంటరీ కన్స్యూమర్ అసిస్టెంట్ నెట్వర్క్ పేరిట కన్స్యూమర్స్ డే నిర్వహిం చారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాదులు కే లక్ష్మి, ఆకుల తేజ కన్స్యూమర్స్ హక్కులపై విద్యార్థులు వ్యక్తం చేసిన సందేహాలను నివృత్తి చేశారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు ప్రిన్సిపల్ డాక్టర్ కేవీ మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల గురించి టెక్నాలజీ ద్వారా తెలుసుకోవాలని సూచన చేశారు. కార్యక్రమంలో కం ప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ బి హెచ్ వి ఎస్ రామకృష్ణ రాజు, డీన్ అకా డమిక్స్ డాక్టర్ వి చంద్రశేఖర్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం జీవన సుజాత, ఎం వివిఎస్ సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.




## ఎస్బిఐ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలకు ప్రీస్కూల్ మెటీరియల్ వితరణ





నంద్యాల బొమ్మలసత్రం డిసెంబర్ 24 (ప్రజా రిపబ్లిక్ న్యూస్)

నంద్యాల టౌన్ సెంటర్లో వి సీ. కాలనీ 2,3,నీ వర్తి నగర్ అంగన్వాడీ కేంద్రాలలో ఎస్ బి ఐపాన్ ఇండియ సీ ఎస్ ఆర్ యాక్టివిటీస్ అప్గ్రేడిన్ అంగన్వాడి సెంటసర్స్ అమరవతి సర్కిల్ ఏపీ ఇంపుల్మెంటెడ్ బైమిత్ర హెూలిస్టిక్ హెల్త్ సొసైటీల చైర్మన్ లక్ష్మి సి డీ పీ ఓ ఆధ్వర్యంలో జరిగినది .ఒక లక్ష రూపాయల విలువగల ప్రీస్కూలు మెటీరియల్ ఇవ్వడం జరిగిందివాటర్ ఫిల్టర్, రైస్ కుక్కర్ టెలివైసన్. ప్లేట్లు, గ్లాస్ లో జారు సీసాలు, బాస్కెట్ బాల్, బుక్స్, పలకలు, స్కూల్ బ్యాగ్ లు, చాపలు, రాక్ ఇంకా చాలా ఎక్కువ వస్తువులు అందజేశారు.తల్లులకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించడం అయినది సూపర్వైజర్ నజీరా సుజాత మహిళా పోలీస్ అంగన్వాడి టీచర్లు అంగన్వాడీ హెల్పర్లు పాల్గొనడం అయినది.

## రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్. సి. సి. క్యాడేట్స్ కు అభినందన సభ





రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్. సి. సి. క్యాడేట్స్ కు అభినందన సభ
దివ్యాంగుల దినోత్సవం రోజు ఎన్.సి.సి.విద్యార్థుల సేవలు విశిష్టమైనవి.

నంద్యాల డిసెంబర్ 24( రిపబ్లిక్ న్యూస్) : నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో, ఈనెల టౌన్ హాల్ లో నిర్వహించిన ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజు దివ్యాంగులకు విశిష్ట సేవలందించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి క్యాడేట్స్ ను అభినందించి బహుమతులు అందజేశారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి,ప్రముఖ న్యాయవాది,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు,రోటరీ మాజీ గవర్నర్ కందుకూరి శ్రీరామ్మూర్తి, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయబాబు, సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యులు మహేశ్వర్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం రోజున ప్రతి ఏటా భారీ సేవా కార్యక్రమాలను చేస్తున్నామని అయితే వాటిని ఆరోజు దివ్యాంగులకు అందించడంలో, అదేవిధంగా దివ్యాంగులకు ఆ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన రామకృష్ణ డిగ్రీ కళాశాల ఎన్.సి.సి. క్యాడేట్స్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి,వెదుర్ల రామచంద్రరావు,కందుకూరి శ్రీరామమూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఏటా దివ్యాంగులకు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ సేవా కార్యక్రమాలు నిర్వహించడమే కాకుండా దివ్యాంగులకు నిరంతరం తమ కార్యాలయం ద్వారా సహకరిస్తున్న దివ్యాంగుల సంక్షేమ సంఘం సేవలు మరువ లేమన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయబాబు,లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు మహేశ్వరరెడ్డి ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్, కార్యదర్శి శిరిగిరి రమేష్, ఉపాధ్యక్షులు సోమేశుల నాగరాజు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ చేసిన

# జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా









నంద్యాల, డిసెంబర్ 24, రిపబ్లిక్ న్యూస్::

జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తనిఖీ చేశారు. మంగళవారం సాయంత్రం నంద్యాల పట్టణం పొన్నాపురం కాలనీలో వున్న డివిజనల్ పంచాయతీ కార్యాలయం, సచివాలయం 2, అంబేద్కర్ భవన్, సాంఘిక సంక్షేమ కార్యాలయం, చంటి పిల్లల ప్రత్యేక దత్తత కేంద్రాలను పరిశీలిస్తూ సిబ్బంది, కార్యకలాపాల పనితీరుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కార్యాలయాల్లోని చుట్టుపక్కల ప్రదేశాలు దురాక్రమణలకు గురికాకుండా పరిరక్షించుకోవాలన్నారు. చంటి పిల్లల ప్రత్యేక దత్తత కేంద్రాన్ని చక్కగా, పరిశుభ్రంగా ఉంచుకున్నారని కలెక్టర్ ప్రశంసించారు. చంటి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు పిల్లలను బాగా చూసుకోవాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

# వాటర్ షెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా





**సంజామల/నంద్యాల డిసెంబర్ 23, రిపబ్లిక్ న్యూస్::**

లిభూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. మంగళవారం సంజామల మండలంలోని ఆకుమల్ల గ్రామంలో వాటర్షెడ్ పథకం కింద చేపట్టిన చెక్ డాములు, ఫారం ఫండ్స్, మినీ పర్కులేషన్ ట్యాంకులు, గార్బేజ్ స్ట్రక్చర్లు తదితర పనులను పరిశీలించారు. అనంతరం గ్రామ సచివాలయంలో వాటర్ షెడ్ కమిటీ సభ్యులతో సమావేశమై వాటర్ షెడ్ వల్ల కలిగే ప్రయోజనాలను కలెక్టర్ వివరించారు. అట్టడుగున ఉన్న భూగర్భ జలాలను పైకి తీసుకురావడానికి వాటర్ షెడ్లు ఉపయోగపడతాయన్నారు. భూమిపై పడ్డ వర్షపునీరు వృధాగా పోకుండా ప్రతి నీటి బిందువును భూమిలోకి ఇంకింప చేసి భూగర్భ జలాలను పెంచడమే వాటర్ షెడ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కొండలు, వాగు వంకల నుండి నీటిని సంరక్షించి నీటి నిల్వకుంటలు, పొలాల నుండి మట్టి కొట్టుకుపోకుండా అడ్డుగా రాతి కట్టలు, ఇరువైపులా మొక్కలు నాటడం, చెట్లు పెంచడం కందకాల త్రవ్వకం, ఊట కుంటలు, డగవుట్ ఫాండ్స్, ఇంకుడు గుంతలు తదితర పనులు చేపట్టి నీటిని సంరక్షించుకొని అవసరమైనప్పుడు పొలాలకు వినియోగించుకోవచ్చన్నారు. ఉపాధి హామీ కింద చేపట్టే పనులు కమిటీ సభ్యుల ఆమోదంతో ప్రతిపాదనలు పంపాలన్నారు. జిల్లాలో ఇంకా 20లక్షల పని దినాలను ఉపాధి వేతనదారులకు కల్పించాల్సి ఉందని... సంజామల మండలంలో ఉపాధి పనులకు ఎక్కువగా అవకాశాలు ఉన్నాయని వేతన దారులను మోటివేట్ చేసి లేబర్ బడ్జెట్ ను పెంచాలని ఏపీఓ, ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి వేతన దారుడికి రోజుకు 300 రూపాయలు అందిస్తోందని అయితే ఈ జిల్లాలో రోజుకు 245 రూపాయల కూలి మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. లేబర్ బడ్జెట్ ఎంత పెరిగితే అంత మెటీరియల్ కాంపోనెంట్ వస్తుందని ఆ నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు, డ్రైన్లు ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ సమయపాలన పాటించడంతోపాటు నిర్దేశించిన పనులు నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు.హౌస్ హెూల్డ్ సర్వే, జియో ట్యాగింగ్ తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సచివాలయ ముందుభాగంలో పారిశుద్ధ్యం సరిగ్గా లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ సచివాలయంతో పాటు పరిసర ప్రాంతాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు వివిధ సంక్షేమ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. సోలార్ ఇంజన్లు తదితర వాడకాలపై నిర్దిష్టమైన సూచనలు జారీ చేయాలన్నారు. సచివాలయంలో టాయిలెట్ నిర్మాణానికి సర్పంచ్ సహకారం తీసుకొని ఏర్పాటు చేయించాల్సిందిగా పంచాయితీ సెక్రటరీని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సదస్సుల నిర్వహణపై విఆర్ఓ, సర్వేయర్లతో మాట్లాడుతూ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డ్వామా పిడి జనార్దన్ రెడ్డి, వాటర్ షెడ్ అడిషనల్ పిడి మాధవీలత, ప్రాజెక్ట్ ఆఫీసర్ విజేత, గ్రామ సర్పంచ్, ఎంపీడిఓ,ఏపీడి, ఎపిఓ తదితరులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

# జాతీయ వినియోగదారుల దినోత్సవం






**నంద్యాల, డిసెంబర్ 24, రిపబ్లిక్ న్యూస్ ::**

కలెక్టరేట్ నందు గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జరిగిన జాతీయ వినియోగ దారుల దినోత్సవం, 2024 సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విశిష్ట అతిదిగా విచ్చేసినారు. ఇంచార్జ్ జిల్లా పౌర సరఫరాల అధికారి రాజు అధ్యక్షతన జరిగిన జాతీయ వినియోగ దారుల దినోత్సవం ఉద్దేశించి జిల్లా జాయింట్ కలెక్టర్ వారు మాట్లాడుతూ, వినియోగదారుల సంక్షేమం కోసం వారికి అవగాహన కల్పించడం కోసం వారి హక్కులు గుర్తు చేయడం కోసం ప్రతి యేటా ఇట్టి ఉత్సవాలు జరుపబడుచున్నవి. వినియోగదారులకు ఏదోఒక విషయముపై అవగాహన పెంచేందుకు జాతీయ వినియోగదారుల దినోత్సవం ఒక ముఖ్యమైన సందర్భంగా మారింది. జాతీయ వినియోగ దారుల దినోత్సవం-2024 వ సంవత్సరం నకు గాను భారత ప్రభుత్వం వారు నిర్ణయించిన ఇతివృత్తం "వినియోగదారు న్యాయపాలనకు వర్చువల్ విచారణలు మరియు డిజిటల్ సౌలభ్యం "వర్చువల్ హియరింగ్ అనగా ఆడియో- విజువల్ ద్వారా నిర్వహించబడే కోర్టు విచారణలు, వర్చువల్ హియరింగ్ యొక్క ప్రయోజనాలు, వర్చువల్ హియరింగ్ యొక్క ప్రతికూలతలు గురించి మరియు ఈకామర్స్ ఫ్లాట్ ఫార్మ్ (ఆన్ లైన్) వస్తువులు తయారుచేస్తున్న కంపెనీలకి, వాటిని కొనుగోలు చేస్తున్న వినియోగదారులకీ మధ్య వారధిగా మాత్రమే ఉంటాయి. కేవలం విశ్వసనీయత ఆధారంగా కొనుగోలుదార్లు కొనుగోలు చేయాలనీ, ప్రతి వినియోగదారుడు డిజిటల్ లావాదేవీలు మరియు సమాచార మార్పిడి చేసేటప్పుడు కొన్ని స్వీయ జాగ్రత్తలు పాటించాలని, తాను కొనుగోలు చేసిన వస్తు సేవల విషయంలో మోసపోయిన వినియోగదారులు అందుబాటులో ఉన్న పరిష్కార వేదికలను ఆశ్రయించడానికి ఏమాత్రం వెనుకాడకూడదు. ప్రతి వినియోగదారుడు వినియోగదారుల రక్షణ చట్టం-2019 పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలి. ఒకవేళ వస్తు సేవల కొనుగోలు విషయంలో మోసపోతే సంభందిత అధికారులకు ఫిర్యాదు చేయడానికి ముందుకు రావాలి. మన నిర్లిప్తత మార్కెట్ మోసాలకు ఆజ్యం పోసినట్లవుతుంది. కాబట్టి మనం చేసే ఫిర్యాదు వల్ల మనకే కాదు, సమాజానికి కూడా మేలుచేసినవారమవుతాం. పరిష్కారానికి వీలు

వినియోగాదారునికి సత్వర న్యాయం సులభమైన విధానంలో అందించే విధంగా, సరళతరం , శక్తివంతం సత్వర పరిష్కారానికి వీలు కల్పించేందుకు రాష్ట్ర కమిషన్ మరియు జిల్లా కమీషన్లను బలోపేతం చేయబడ్డాయి. కావున బాధిత వినియోగదారులు మరింత ఉత్సాహంగా ఈ న్యాయవ్యవస్థను ఆశ్రయించి లబ్ధి పొందగలరని ఆశిస్తున్నాము. ఈ కార్యక్రమమునకు హాజరైన ఇతర జిల్లా అధికారులు జాతీయ వినియోగ దారుల దినోత్సవం, 2024 గురించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు, జిల్లా వ్యవ సాయ అధికారి, సహాయ పౌర సరఫరాల అధికారి రవి బాబు, జిల్లా వినియోగ దారుల అధ్యక్షుడు అమీర్ బాష, విజయ కుమార్, బొళ్లు ప్రసాద్, రజనికాంత్, శ్రీనివాసులు, ప్రసాద్ రావు, శేఖర్ రెడ్డి ఫకీర్ అహ్మద్, కిషోర్ కుమార్, నాగేశ్వర్ రెడ్డి, జిల్లా నలుమూలల నుండి విద్యార్థిని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 హైబ్రిడ్

# మిరప విత్తనాలతో అధిక దిగుబడి:-లక్ష్మీనారాయణ(సీడ్స్ ఆఫీసర్)



పాములపాడు డిసెంబర్ 24 రిపబ్లిక్ న్యూస్:- మిరప సాగుపై క్షేత్రస్థాయి ప్రదర్శన మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 హైబ్రిడ్ సీడ్స్ మిరప విత్తనాలతో అధిక దిగుబడులు లభిస్తావని మహానంది సీడ్స్ సెల్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, ఫీల్డ్ ఆఫీసర్ మహేష్ లు స్పష్టం చేశారు. మంగళవారం గద్వాల జిల్లా, మండలం కర్వపల్లి గ్రామంలో పరుశు రాముడు సాగు చేసిన మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 హైబ్రిడ్ మిరప పంటలో ఐజ మండల కేంద్రంలోని, వెంకటేశ్వర హైబ్రిడ్ సీడ్స్ యాజమాని మెహన్ ఆధ్వర్యంలో రైతు క్షేత్రస్థాయి ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల రైతులు కర్వపల్లి గ్రామానికి చెందిన పరుశురాముడు సాగుచేసిన బ్యాడిగి-333 హైబ్రిడ్ మిరప పంటను పరిశీలించారు. అనంతరం సేల్స్ మేనేజర్- లక్ష్మీనారాయణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ..బ్యాడిగి-333 మిరప మొక్క కింది భాగం నుండి జుట్టు చివరి వరకు కాపు కాస్తుందన్నారు. అంతేకాక మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 రకం మిరప ప్రస్తుత పరిస్థితుల్లో కూడా వైరస్, తెగుల్లు మరెన్నో ఇతర ఎదురయ్యే సమస్యల నుండి తప్పించుకొని రోగ నిరోధక శక్తిని కలిగి అధిక దిగుబడులు ఇస్తుందని తెలియజేస్తూ రైతులు మహానంది హైబ్రిడ్ సీడ్స్ బ్యాడిగి-333 లాంటి అధిక దిగుబడును ఇచ్చే పంటను సాగు చేసి రైతులందరూ కూడా అధికంగా పంటలు పండించుకొని లాభసాటి ఆదాయాన్ని పొందాలని తెలియజేశారు.



## హిందీ పాత పాటల మధుర గాయకుడు మహమ్మద్ రఫీ పాట వింటే ఆ అనుభూతి సుమధురం:-డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు( అవార్డు గ్రహీత అంతర్జాతీయ సమాజ సేవకుడు)



**పాములపాడు డిసెంబర్ 24 (రిపబ్లిక్ న్యూస్):-**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఢ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు హిందీ పాటల మహా గాయకుడు మహమ్మద్ రఫీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత %ఢ% అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు మాట్లాడుతూ మధుర గాయకుడు మహమ్మద్ రఫీ గళం విప్పితే గంధర్వగానం మాధుర్యానికి చిరునామా ఆ గొంతు తరాలు మారినా, ఆస్వాదించడమే మన వంతు అయిందన్నారు.
అందులో అంతులేని మత్తు, ఆయన పాటలు వినడమే గమ్మత్తు అన్నారు.
మొహమ్మద్ రఫీ మధురగీతాలతోనే అనునిత్యం ఆయన సెల్ఫీ, వందల కొద్దీ పాటలు పాడి, ఎన్నో సినిమాల హిట్టుకు బాటలు వేసిన గొప్ప గాయకుడు అన్నారు.
ఎప్పటి బైజుబవ్రా దునియాకే రఖువాలే సును దర్ధబరే మెరే నాలే ఈ పాట ఎవరైనా వినాల్సిందే అని, రఫీ గాత్రం, శ్రోతలనుజి ముగ్ధలను చేసే మహామంత్రం, బాలీవుడ్ సినిమాల సక్సెస్ సూత్రం మహమ్మద్ రఫీ పాటలే అని అన్నారు.
రఫీకి ముందు సైగల్ హవా నడిచినా, ఆయనకు సమకాలికంగా ముఖేష్, మన్నాడే, మహేంద్ర కపూర్, కిశోర్ కుమార్ జమానా సాగినా కూడా హిందీ పాటకు చిరునామా మహమ్మద్ రఫీ అని అన్నారు.
ఎవరైనా,ఎంతటి వారైనా రఫీకి ముందూ వెనకా అంతే బాక్సాఫీస్ ఆయన మౌత్ పీస్ లోనే ఉందన్నారు.
పదిహేడు భాషల్లో పాటలు పాడి, అవన్నీ కూడా మహమ్మద్ రఫీ తెలుగు ప్రేక్షకులకూ కూడా అందించాడన్నారు.
తన గానామృత కాఫీ.. ఎంతవారు గాని వేదాంతులైన గాని ఆ మధురగాయకుడి పాటకు ఎవరైనా ఫిదా అయిపోతారన్నారు.
హసీనా ఓ హసీనా అంటూ గొంతెత్తితే తేనెలు గ్రోలుకోవడమే సదా నేడే తెలిసింది ఈనాడే తెలిసింది తీయని పాటకు రూపం వస్తే అది రఫీలాగే ఉంటుందని తెలుగు పాటకు హిందీ యాస కానీ ఆరాధన సినిమాకి ఆ ముద్ద గొంతే శ్వాస తాను దూరమై వెళ్ళినా నీకేలా ఇంత నిరాశ అనుకోకుండా ఆయన పాడిన వందలాది మధురగీతాలను వింటూ ఉండడమే అభిమానులుగా మనకు తెలియని ఆనందం, మధురమైన అనుభూతి కలిగిస్తుందన్నారు.
మళ్లీ వస్తానన్న అమర గాయకుడు క్యా హువా తేరే వాదా..
"మళ్లీ నీ పాట కోసం వేచి చూడడమే మా ఇరాదా హై" అని సింగపూర్ తెలుగు సమాజం సంఘం తరపున ఉపాధ్యక్షుడు %ఢ% అవార్డు గ్రహీత, అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు అన్నారు.

## జనవరి 1న స్వామివార్ల స్పర్శదర్శనం మరియు ఆర్జిత అభిషేకాలు నిలుపుదల



, శ్రీశైలం :

శ్రీశైల దేవస్థానం జనవరి 1వ తేదీ ఐచ్ఛిక సెలవురోజు కారణంగా భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది.ఈ కారణంగా శ్రీస్వామివార్ల స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. ఆ రోజున భక్తులందరికీ కూడా కేవలం శ్రీస్వామివారి అలంకార దర్శనం మాత్రమే కల్పించబడుతుంది.శ్రీ స్వామివారి ఆర్జిత గర్భాలయ అభిషేకాలు,ఆర్జిత సామూహిక అభిషేకాలు కూడా నిలుపుదల చేయబడ్డాయి. అలాగే ఉదయాస్తమానసేవ, ప్రాతఃకాలసేవ, ప్రదోషకాలసేవలు కూడా నిలుపుదల చేయడం జరిగింది.